# తొలి వెలుగు

సోమవారం,
21 సెప్టెంబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్ తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## ఆడాళ్లు..అందుకేనట!



**కాబూల్, తొలివెలుగు:** ఆఫ్ఘనిస్తాన్‌లో మహిళల పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతూనే ఉంది. ఇప్పటికే మహిళా శిశుసంక్షేమశాఖలో మహిళా ఉద్యోగులను విధుల నుండి తొలగించారు. తాజాగా కాబూల్‌లో పురుషులు చేయలేని పనుల్లో కొందర్ని మాత్రమే అనుమతిస్తామన్నారు. టాయిలెట్స్ క్లీనింగ్ వంటి పనులకు మాత్రమే మహిళా ఉద్యోగుల సేవలను తాలిబన్లు వాడుకుంటారట.

## తారలు..కడిగిన ముత్యాలు?



హైదరాబాద్, తొలివెలుగు: టాలీవుడ్ డ్రగ్స్ కేసును ఎక్సైజ్ శాఖ క్లోజ్ చేయాలని భావిస్తుందా..? అంటే అవుననే కనపడుతోంది. ఈ మొత్తం కేసులో బలమైన ఆధారాలేమీ లేవని అబ్కారీ శాఖ కోర్టుకు తెలిపింది. సెలబ్రిటీలపై బలమైన, తగినన్ని ఆధారాలు ఏమీలేవని చార్జ్ షీట్‌లో పేర్కొంది. వారిపై కెల్విన్ అనేక విషయాలు చెప్పినాఅవేవీ నమ్మశక్యంగా లేవని తెలిపింది.

## టాప్ సీక్రెట్..?

● ఎవరో..ఏదో..దాస్తున్నారు!



**హైదరాబాద్, తొలివెలుగు:** డ్రగ్స్ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. మాదక ద్రవ్యాలను విక్రయించే కెల్విన్ ను 2017 జులై లో తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేసారు. ఎక్సైజ్ పోలీసుల విచారణలో కెల్విన్ అనేక విషయాలు వెల్లడించాడు. వాటి ఆధారంగా నాటి ఎక్సైజ్ కమిషనర్ అకున్ సబర్వాల్ పూర్తి స్థాయి విచారణ చేపట్టాడు. తాను డ్రగ్స్ ఎవరెవరికి సరఫరా చేసింది, ఎక్కడెక్కడ సరఫరా చేసింది కెల్విన్ పూస గుచ్చినట్లు చెప్పాడు. ఆ సమాచారం ఆధారంగా అకున్ సబర్వాల్ సినీ ప్రముఖులు చాలామందిని విచారించారు. ఇది ఎటెటో వెళుతుందని గ్రహించిన కొందరు సినీ ప్రముఖులు ప్రభుత్వ పెద్దల పై

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# డ్రగ్స్ @9వేల కోట్లు







**అమరావతి, తొలివెలుగు:**

ఏపీని డ్రగ్స్ వార్త కుదిపేస్తోంది. ఆఫ్ఘనిస్తాన్ నుంచి విజయవాడ అడ్రస్ తో రూ.9వేల కోట్ల హెరాయిన్ గుజరాత్ కు చేరుకోవటంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అతిపెద్ద డ్రగ్ రాకెట్ కన్ను బెజవాడపై పడిందా..? డ్రగ్ డీలర్లు ఆ ఏరియాను కేంద్రంగా మార్చుకున్నారా..? లాంటి అనేక అనుమానాలు వ్యక్తం అయ్యాయి. పోలీసులు సైతం షాక్‌కు గురైన పరిస్థితి. ఈక్రమంలో నగర పోలీస్ కమిషనర్ బత్తిన శ్రీనివాసులు స్పందించారు. గుజరాత్ పోర్టులో పట్టుబడిన హెరాయిన్ తో విజయవాడకు ఎలాంటి సంబంధం లేదని అంటున్నారు సీపీ. ఆఫ్గాన్ నుంచి దిగుమతి చేసుకున్న డ్రగ్స్ ను నగరానికి తీసుకొచ్చి, ఇక్కడి నుంచి దక్షిణాది రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లుగా కథనాలు

- ● ఆఫ్ఘాన్ టూ ఆంధ్రా
- ● డ్రగ్స్ సరఫరా కేసులో కొత్త ట్విస్ట్
- ● విజయవాడ అడ్రస్‌తో గుజరాత్‌కు
- ● వేలకోట్ల హెరాయిన్ కంటైన్మెంట్
- ● డ్రగ్ డీలర్ల కేంద్రంగా విజయవాడ..?
- ● బెజవాడతో సంబంధం లేదన్న సీపీ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## జీరోలైన హీరోలు

**హైదరాబాద్, తొలివెలుగు:** రాష్ట్ర రాజకీయాలలో ఒకనాడు హీరోలుగా ప్రజల ముందు చెలామణి అయిన నాయకులు నేడు జీరోలుగా మారి చెల్లకుండా పోయారు. ఇది నిజం. తెలుగుదేశం, కాంగ్రెస్‌లను వీడి టీఆర్ఎస్‌లో చేరిన నాయకుల పరిస్థితి నూటికి నూరుపాళ్లు అలాగే ఉంది. నాడు పులులుగా వ్యవహరించి అధిష్టానం దగ్గర హోదా చేయించుకున్న నాయకులు, నేడు కేసీఆర్ దగ్గర పిల్లులుగా ఉంటున్నారు. ఒకనాడు వారు అధినాయకుడిని ఎప్పుడంటే అప్పుడు వెళ్లి కలిసేవారు కానీ నేడు కేసీఆర్‌ను కలవాలంటే నెలల తరబడి వెయిట్ చేయాల్సిన పరిస్థితి. చంద్రబాబు మంత్రి వర్గంలో పనిచేసిన కడియం, తుమ్మల, పోచారం, తలసాని..కాంగ్రెస్ ప్రభుత్వం లో మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రా రెడ్డి, దానం నాగేందర్‌ల తోపాటు అనేకమంది ఎమ్మెల్యేల పరిస్థితి చూసి వారి అనుచరులు త నాయకులను కేసీఆర్ జీరోలను చేసారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## భయమేల మిత్రమా?

● రగులుతున్న డ్రగ్స్ ఛాలెంజ్



**హైదరాబాద్, తొలివెలుగు:** ఇప్పుడు రాలేకపోయినా..గంట ముందు ఎప్పుడు, ఎక్కడో చెప్పినా తను డ్రగ్స్ పరీక్షలకు వస్తానని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. యువతకు మార్గదర్శకంగా ఉన్న మనం బహిరంగంగా డ్రగ్స్ టెస్టులు చేసుకుంటే తప్పేముంది.. ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. కేటీఆర్.. ఇప్పుడు రాహుల్‌ను రమ్మని...తీరా ఆయన వస్తా అన్నాక ఇవాంకా ట్రంప్ ను రమ్మంటే

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నగరానికి ఫీవర్

● ఆసుపత్రులు ఫుల్



**హైదరాబాద్, తొలివెలుగు:**

ప్రతీ ఏటా జూలై నుంచి సెప్టెంబర్ మధ్యలో వైరల్ జ్వరాలు సాధారణమే. కాకపోతే ఈసారి కేసుల తీవ్రత ఎక్కువగా ఉంది. హైదరాబాద్ లో గత 15 రోజుల్లో 50 నుంచి 60శాతం జ్వరాల కేసులు పెరిగిపోయాయి. రోగుల తో ఆసుపత్రులు నిండిపోతున్నాయి. నీలోఫర్ హాస్పిటల్‌లో దాదాపు 800పడకలు నిండిపోయాయి. ప్రైవేట్ ఆసుపత్రులు దాదాపు ఫుల్‌గా కనిపిస్తున్నాయి. ఇప్పటిదాకా నమోదైన కేసుల్లో దాదాపు 40శాతం డెంగ్యూ కాగా..మిగిలినవి వైరల్ జ్వరాలు. జలుబు, దగ్గు, జ్వరంతో పాటు తలనొప్పి, కళ్లు మంటలు ఉంటే కచ్చితంగా డాక్టర్‌ను సంప్రదించడం బెస్ట్. ముఖ్యంగా పిల్లల్లో ఈ లక్షణాలు ఉన్నట్లయితే తక్షణమే ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించాలని సూచిస్తున్నారు డాక్టర్లు. ప్రస్తుతం డెంగ్యూ కేసులు ఎక్కువగా ఉన్నాయని.. చికిత్స తీసుకోవడంలో కొంచెం ఆలస్యం చేసినా పిల్లల పరిస్థితి విషమంగా అవుతుందని నీలోఫర్ డాక్టర్ రవి కుమార్ తెలిపారు. ఈనెలలో ఇప్పటివరకు 800 బెడ్స్ ఫుల్ అయ్యాయని చెప్పారు. మొత్తం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పరువునష్టం..కోర్టు నో

**హైదరాబాద్, తొలివెలుగు:** పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తనను పదే పదే డ్రగ్స్ఇష్యూలోకి లాగుతున్నారని, తన పరువుకు భంగం కలిగిస్తున్నారని మంత్రి కేటీఆర్ సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా వేశారు. నష్టపరిహారం ఇప్పించటంతో పాటు వెంటనే చర్యలు ప్రారంభించాలని కేటీఆర్ కోర్టును కోరారు. అయితే, ఈ పిటిషన్ ను కోర్టు విచారణకు స్వీకరించలేదు. పిటిషన్‌తో పాటు జత చేసిన ఆధారాలు సరిగ్గా లేవంటూ కోర్టు పిటిషన్‌కు విచారణ అర్హత లేదని తేల్చింది. దీంతో పూర్తి ఆధారాలతో మంగళవారం మరో పిటిషన్ వేస్తామని కేటీఆర్ న్యాయవాది కోర్టుకు తెలిపారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అది రాహుల్ ఛాయిస్



చండీగఢ్, తొలివెలుగు: పంజాబ్ సీఎంగా కెప్టెన్ అమరీందర్ సింగ్ తప్పుకోవటం..కొత్త సీఎంగా చరణ్ జీత్ చన్నీ ఎంపికలో పూర్తిగా రాహుల్ జోక్యం ఉన్నట్లు తెలుస్తోంది. నిజానికి చన్నీ ఎంపికకు ముందు కాంగ్రెస్‌లో చాలా కసరత్తే జరిగినట్లు తెలుస్తోంది. పంజాబ్‌లో త్వరలో ఎన్నికలు రాబోతున్న సమయంలో ఆప్, అకాళీదళ్, బీజేపీలను కార్నర్ చేసేలా కొత్త సీఎం ఎంపిక ఉండాలని రాహుల్ పట్టుబట్టారని సమాచారం.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# దమ్ముంటే కేసు పెట్టండి

**ఎల్లారెడ్డి, తొలివెలుగు:**





మక్కలు, వడ్లు కొనకపోతే కేసీఆర్ సర్కార్ మెడలు వంచుతుంది బీజేపీ అని నిప్పులు గక్కారు బీజేపీ చీఫ్ బండి సంజయ్. తన పాదయాత్రలో తెలంగాణ జనం గోస తెలుస్తోందని..ఎవరో ఏదో కొన ఊపిరితో ఉన్న పార్టీ నాయకులు ఛాలెంజ్‌లు విసిరితే ఎలా అని ఎద్దేవ చేశారు. డ్రగ్స్ అంటే బలిసినోడి వ్యవహారమనీ, ఏ ఛాలెంజ్ విసురుకున్నా పేద ప్రజలకు పనికొచ్చేలా వుండాలని హితవు పలికారు. అయినా..సరే వెనక్కి తగ్గేది లేదని జనం కోసం తాను చేస్తున్న ఈ యాత్ర ముగిసాక..వైట్, గ్రీన్, రెడ్, పింక్ ఏ ఛాలెంజ్ కైనా తాను సిద్ధమన్నారు బండి. ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎర్రపాడ్ గ్రామ శివారులో బస చేశారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్. 24వరోజు పొద్దున్నే శిబిరం పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్లారు. పొలం గట్లపై తిరుగుతూ వరి పంటను

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

- ● సర్కార్‌కు బండి సవాల్
- ● ప్రశ్నిస్తే..రాజద్రోహమా..?
- ● నేను సర్కార్‌కు ఛాలెంజ్ విసురుతున్నా!
- ● పేదవాడికి, రైతుకు పనికొచ్చే ఛాలెంజ్ ఇది
- ● వైట్ ఛాలెంజ్ పై బండి సెటైర్లు
- ● వైట్, గ్రీన్, రెడ్, పింక్..దేనికైనా రెడీ

## నాపై కుట్ర

సీఎం సంచలనం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

ఇది తిరగబడే నేల..

## బెదిరింపులేల కేటీఆర్?

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వర్సిటీలో కాల్పులు..8మంది మృతి

మాస్కో, తొలివెలుగు:రష్యాలో ఓ దుండగుడు రెచ్చిపోయాడు. పెర్మ్ స్టేట్ యూనివర్సిటీలోకి చొరబడి విద్యార్థులపై విరుచుకుపడ్డాడు. విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో 8మంది చనిపోగా.. ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్టూడెంట్స్ పారిపోవాల్సిందిగా యూనివర్సిటీ సిబ్బంది చెప్పడంతో అందరూ పరుగులు పెట్టారు. భవనం పైనుంచి దూకి ప్రాణాలు దక్కించుకున్నారు. విద్యార్థులు పైనుంచి దూకుతున్న వీడియో ఒకటి వైరల్ అవుతోంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## డబ్బులిస్తేనే..! ఖాకీలకే షాక్

హైదరాబాద్, తొలివెలుగు: ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి వచ్చిన ఓ కానిస్టేబుల్‌కు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి షాకిచ్చింది. ముందుగా డబ్బులు చెల్లిస్తేనే హొవైద్యం అందిస్తామని తెగేసి చెప్పింది. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తర్వాత చెల్లిస్తామని, ముందుగా చికిత్స చేయాలని కోరినా..తాము చేయలేమని హొఅడ్వాన్సుగా డిపాజిట్ చేయాల్సిందేనని తేల్చి చెప్పి నిర్ఘాంతపోయేలా చేసింది. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైత్రివనం వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్ కులకర్ణి విధులు నిర్వహిస్తున్నాడు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ప్రేమకు ప్రాణమిచ్చే ఊరు

వనపర్తి, తొలివెలుగు: పెళ్లిళ్లు స్వర్గంలోనే నిర్ణయించేస్తారని అంటుంటారు. కానీ ఆ ఊరిలో మాత్రం ముమ్మాటికి మనుషులు, వారి మనసులే హొవైవాహిక జీవితాన్ని నిర్ణయిస్తాయి. కులం, మతం ఆ ఊళ్లో సెకండరీ.వనపర్తి జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలోని అచ్యుతాపురమే ఆ ఆదర్శ గ్రామం. ఇప్పటి వరకు అక్కడ 50 ప్రేమ వివాహాలు జరిగాయి. ప్రేమ వివాహాలు అంత బలమైనవి కావని, చివరి వరకూ నిలబడవన్న రొటీన్ వార్నింగులు ఇచ్చే పెద్దల కళ్లు తెరిపించేలా ఆ జంటలు జీవిస్తున్నాయి.ప్రేమ వివాహాలు అంత బలమైనవి కావని, చివరి వరకూ నిలబడవన్న రొటీన్ వార్నింగులు ఇచ్చే పెద్దల కళ్లు తెరిపించేలా ఆ జంటలు జీవిస్తున్నాయి.

## టీటీడీ ..గవర్నర్‌కు ఫిర్యాదు

విజయవాడ, తొలివెలుగు: టీటీడీ పాలకమండలి నియామకంపై రాజకీయ రచ్చ కొనసాగుతోంది.ఇప్పటికే ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని టీడీపీ ఆరోపిస్తోంది.శతాబ్దాల చరిత్ర ఉన్న టీటీడీకి ఇంతకుముందెన్నడూ లేనివిధంగా 81 మందితో జంబో బోర్డు ఏర్పాటు చేయడం కరెక్ట్ కాదని అంటోంది.ఇదంతా చూస్తుంటే రాజకీయ ప్రయోజనాలు, వ్యాపార ధోరణే కనిపిస్తోందని విమర్శిస్తోంది.తాజాగా ఇదే అంశంపై బీజేపీ కూడా ఫోకస్ పెట్టింది. టీటీడీ పాలకమండలిలో ప్రత్యేక ఆహ్వానితులుగా 50మందిని నియమించడంపై బీజేపీ అభ్యంతరం చెబుతోంది. టీటీడీని రాజకీయ పునరావాసంగా మారుస్తున్నారని మండిపడుతోంది.ఈ క్రమంలోనే ఏపీ బీజేపీ నేతలు గవర్నర్ హరిచందన్‌ను కలిశారు. టీటీడీ జంబో బోర్డు ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వంపై ఫిర్యాదు చేశారు.గవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు. టీటీడీ జంబో బోర్డును తాము వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.

## బిగ్ బాస్.. ఆయనకు 350 కోట్లా..!

ముంబై, తొలివెలుగు: హిందీ బిగ్ బాస్‌కు ఉన్న క్రేజ్ ఏంటో తెలిసిందే. 14 సీజన్స్ ముగించుకుని త్వరలో 15వ సీజన్ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించిన ప్రోమోలను రెండు రోజుల క్రితం విడుదల చేశారు. ఎప్పటిలాగే బాలీవుడ్ హీరో సల్మాన్‌ఖాన్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్నాడు.అయితే ఈసారి సల్మాన్ రెమ్యూనరేషన్ కు సంబంధించి ఓ ఇంట్రస్టింగ్ న్యూస్ వైరల్ అవుతోంది. బిగ్‌బాస్ 15 కోసం సల్మాన్ ఏకంగా రూ.350కోట్లు తీసుకుంటున్నాడట. అదికూడా 14 ఎపిసోడ్‌ల కోసం.

# అమ్మకానికి కేసీఆర్ గుడి

**మంచిర్యాల, తొలివెలుగు:** టీఆర్ఎస్ కార్యకర్తలు,కేసీఆర్ ఫ్యాన్స్‌కు బంపర్ ఆఫర్.గులాబీ పార్టీపై,తమ నాయకుడిపై అభిమానాన్ని చాటుకునేందుకు వారికి మంచి అవకాశం వచ్చింది. టీఆర్ఎస్ కోసం సర్వం ధారపోసి అప్పులపాలై, ఉన్నఆస్తిని కూడా లోకల్ రౌడీ షీటర్ ఒకరు ఆక్రమించుకోవడంతో దిక్కులేనివాడయిన ఓ లోకల్ లీడర్ సమస్య ఇది.మంచిర్యాల జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గుండా రవీందర్ రెడ్డి గతంలో కేసీఆర్‌పై వీరాభిమానంతో నిర్మించిన కేసీఆర్ గుడిని తాజాగా అమ్మకానికి పెట్టాడు. ఔత్సాహికులెవరైనా కొనుగోలు చేయవచ్చని ఫేస్‌బుక్ వేదికగా పోస్టులు పెట్టాడు.ఆసక్తి గలవారు 98668 85308 నెంబర్‌లో సంప్రదించవచ్చని అందులో వివరించాడు.దండేపల్లికి చెందిన గుండా రవీందర్ తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలకంగా పనిచేశాడు.టీఆర్ఎస్ పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా.. అందులో పాల్గొని,విజయవంతం






- ఆకలి ముందు ఓడిపోయిన అభిమానం
- వీరాభిమానికి తప్పని పరిస్థితి
- నాడు గుడి కట్టి..నేడు బతకలేక
- ఉద్యమంలో కీలకంగా..రవీందర్
- నేడు రౌడీషీటర్ చేతిలో దగా

చేసేందుకు తీవ్రంగా కష్టపడేవాడు. ఈ క్రమంలో ఆస్తులన్నింటిని అమ్ముకోవడమేగాక.. 30కిపైగా బైండోవర్ కేసుల్లో పోలీస్ స్టేషన్లు చుట్టూ తిరిగి ఇబ్బందులపాలయ్యాడు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కేసీఆర్ అంటే అభిమానాన్ని మాత్రం దాచుకోలేకపోయాడు.ఈ క్రమంలో రూ.3లక్షలు వెచ్చించి,కేసీఆర్,తెలంగాణ తల్లి,ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలతో కూడిన ఓ గుడిని నిర్మించి సంచలనంగా మారాడు. తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్న రవీందర్ రెడ్డి.. ఇప్పుడు తీవ్ర కష్టాల్లో మునిగిపోయాడు.ఆయన నడిపించే ఒక కేబుల్ నెట్వర్క్‌ను రౌడీ షీటర్ మౌలానా ఆక్రమించుకున్నాడు. స్థానిక ఎమ్మెల్యే,ఎంపీకి విన్నవించుకున్నాపట్టించుకోలేదు. పోలీస్ కంప్లైంట్ చేసినా ఎలాంటి సహాయం చేయలేదు. చివరకు ప్రగతి భవన్, తెలంగాణ భవన్ ముందు ఆత్మహత్యాయత్నం చేసినా న్యాయం జరగలేదు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బడి "బంధు" లేదా?

**హైదరాబాద్, తొలివెలుగు:**



కరోనా ఎఫెక్ట్‌తో మూతబడ్డ ప్రభుత్వ పాఠశాలలు 18 నెలల తర్వాత సెప్టెంబర్ 1న రీ ఓపెన్ అయ్యాయి. చాలా రోజులు మూసి ఉండడం వల్ల స్కూళ్లలో తలుపులు, కిటికీలు పాడవడమే కాకుండా స్లాబులు పెచ్చులూడి పడి స్టూడెంట్స్‌కు, టీచర్లకు గాయాలవుతున్నాయని బీజేపీ సీనియర్ నాయకురాలు విజయశాంతి అన్నారు.పాఠశాలల్లో కరోనా రూల్స్ కఠినంగా పాటించా లని విద్యాశాఖ మంత్రి, ఆఫీసర్లు చెప్పారే గానీ ఎక్కడా అమలు కావడం లేదన్నారు. మెయింటనెన్స్ గ్రాంట్ రాక ఏ స్కూల్ లోనూ హ్యాండ్‌వాష్,శానిటైజర్స్ కొనే పరిస్థితి లేదనీ, కనీసం సబ్బులను కూడా అందుబాటులోఉంచట్లేదని రాములమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## దేశద్రోహం,రాజద్రోహం..!

- రేవంత్‌పై ఎమ్మెల్యే సీరియస్

**ఆర్మూర్, తొలివెలుగు:**



పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రేవంత్‌రెడ్డిపైదేశ ద్రోహం, రాజద్రోహం కేసులు పెట్టి బట్టలు విప్పి కొడుతారంటూ కామెంట్ చేశారు.నేను ఇప్పటికే రాహుల్ గాంధీకి లేఖ రాశానని, రేవంత్ పదవి ఊడిపోవటం ఖాయమని వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించాలన్నారు.రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్..వాడితో పోటీనా అంటూ కామెంట్ చేశారు.మా పాలనను ట్రంప్ కూతురు కూడా మెచ్చుకుందని,కేటీఆర్ అంతర్జాతీయ నాయకుడైతే రేవంత్ గల్లీ నాయకుడన్నారు.తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేందుకుకే రేవంత్ రెడ్డి ఛాలెంజ్ విసిరిందన్నారు.

## టెట్ సంగతేంటి కేసీఆర్!

**హైదరాబాద్, తొలివెలుగు:**




ఉద్యోగ నోటిఫికేషన్లపై మరోసారి టీఆర్ఎస్ సర్కార్‌ను టార్గెట్ చేశారు వైటీపీ అధ్యక్షురాలు షర్మిల. ఉన్న ఉద్యోగులకే ప్రభుత్వం జీతాలు ఇవ్వలేక ఆస్తులు అమ్ముతోందని మండిపడ్డారు. కొత్తగా ఉద్యోగాలు ఇస్తే సీఎం సీటు అమ్ముకోవాల్సి వస్తుందని భయపడుతున్నారా..?అందుకే ఉద్యోగాలు భర్తీ చేయడం లేదా..? లేక ఇప్పుడే ఎన్నికలు లేవని ఆగారా..?అంటూ సెటైర్లు వేశారు షర్మిల.మరో రెండేళ్ల వరకు ఏ ఢోకా లేదులే తర్వాత చూద్దామనే భావనలో ఉన్నారా అంటూ ప్రశ్నించారు. నాలుగున్నర లక్షల మంది టెట్ కోసం ఎదురుచేస్తున్నారని గుర్తుచేశారు.

## ఉగ్రవాదానికి ఊతమిచ్చారో..?

ఢిల్లీ, తొలివెలుగు:
ఆఫ్ఘనిస్థాన్‌లో సుస్థిరమైన,సుపరిపాలన అందించాల్సిన బాధ్యత తాలిబన్లపై ఉందని సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్ అల్ సౌద్ అభిప్రాయపడ్డారు.అంతర్జాతీయ సమాజానికి వారు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలని కోరారు. అలాగే దేశీయ ఉగ్రవాద గ్రూపులను ఏరివేయాల్సి ఉందని తెలిపారు.భారత్ సందర్శనకు వచ్చిన ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్.. కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశ మైన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో తాలిబన్ల ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సేవకు..ఇదా ప్రతిఫలం?

**ముంబై, తొలివెలుగు:**



బాలీవుడ్ నటుడు సోనూసూద్ ఇండ్లు, కార్యాలయాలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు నాలుగు రోజుల పాటు సోదాలు నిర్వ హించారు.అక్రమంగా విదేశాల నుండి నిధులు వచ్చాయన్న ఆరోపణలతో, 20కోట్లకు లెక్కలు లేవని అధికారులు తేల్చారు. అటు.. కరోనా సమయంలో తను ఎన్నో సేవలు చేస్తే ప్రభుత్వం సోనూసూద్‌కు ఇచ్చే గిఫ్ట్ ఇదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. తాజాగా సోదాలపై సోనూసూద్ స్పందించారు. తను ఎలాంటి తప్పు చేయలేదని,ఐటీ అధికారులు అడిగిన అన్ని వివరాలతో పాటు డాక్యుమెంట్స్ ఇచ్చానన్నారు.ఇంత పర్‌ఫెక్ట్‌గా డాక్యుమెంట్స్ ఎప్పుడూ ఎక్కడా చూడలేదని ఐటీ అధికారులే అన్నారన్నారు.

## ఇది జన విజయం..

**అమరావతి, తొలివెలుగు:**



ప్రజలందరి చల్లని దీవెనలతో పరిషత్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించామని ముఖ్యమంత్రి వైఎస్? జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.పరిషత్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించిన సందర్భంగా సీఎం వైఎస్ జగన్ సోమవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ.. ఈ ఫలితాలు ప్రతి కుటుంబం,ప్రతిమనిషి పట్ల తన బాధ్యతను మరింత పెంచా యని తెలిపారు.పరిషత్ ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.81శాతం పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులను ప్రజలు ఎన్నుకున్నారని, మున్సిపల్ ఎన్నికల్లోనూ 99శాతం వైఎస్సార్‌సీపీ అభ్యర్థులే గెలిచారని తెలి పారు. 86శాతం ఎంపీటీలు,98 శాతం జడ్పీటీసీ స్థానాల్లో గెలిపించారని సీఎం జగన్ హర్షం వ్యక్తం చేశారు.

## పిడుగుపాటు..దంపతులు మృతి

**మంచిర్యాల, తొలివెలుగు:**

మంచిర్యాలలో విషాదం చోటు చేసుకుంది.పిడుగు పడి టూవీలర్ పై వెళ్తున్న భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందగా ఓ చిన్నారి తీవ్రంగా గాయపడింది. సీసీసీ కాలనీకి చెందిన కుటుంబం.. ఫ్లైఓవర్‌పై వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే స్పాట్ కు చేరుకున్నారు. చిన్నారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# జీతాలెప్పుడు..?

- ఆర్.టీ.సీ అంటే..! జీతాలు..
- రావు.. తెలియదు..చెప్పలేము !
- ఆర్టీసీ పట్ల సర్కార్ తీరుపై సెటైర్లు
- జీతాలే లేవు, మరి దళితబంధు ఎలా?
- సమైక్యాంధ్రలోనే బాగుండె: కార్మికులు

**హైదరాబాద్, తొలివెలుగు:** ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని సర్కార్..దళిత బంధు సక్రమంగా అమలు చేస్తుందా..?అని ప్రతిపక్షాలు కేసీఆర్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి.ఇలాంటి సమయంలో ప్రతిపక్ష నేతల ఆరోపణలు తిప్పికొట్టేలా ప్రభుత్వ చర్యలు ఉండాలి. కానీ..ఆ విమర్శలనే నిజం చేసేలా కనిపిస్తోంది పరిస్థితి. 20వ తారీఖు వచ్చినా ఇంకా ఆర్టీసీ కార్మికులకు జీతాలు అందలేదు.నెలవారీ జీతంతో జీవితం గడిపే కార్మికులు.. ప్రస్తుత పరిస్థితుల్లో బతుకు బండి ఎలా నడుపుతున్నారని తెలుసు






కునే ప్రయత్నం చేసింది తొలివెలుగు.ఆర్టీసీ కార్మికుల్లో ఎవరిని పలకరించినా కష్టాలే.జీతాలు సరిగ్గా రాక అప్పులపాలు అవుతున్న పరిస్థితని వాపోయారు. సమైక్యాంధ్రలో ఉన్నప్పుడే జీతాలు సరిగ్గా వచ్చాయని కొందరు కార్మికులు తెలుపగా.. ఇస్తామన్న పీఆర్సీ కూడా ఇవ్వలేదని మరికొందరు మండిపడ్డారు.తమ గురించి కొట్లాడేవారే లేరని చెబుతున్నారు.